ప్రజాశక్తి


ఆదివారం 12 మే 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా





గప్‌చిప్



- ముగిసిన ప్రచారం
- మూగబోయిన మైకులు
- ప్రలోభాలకు ఎర
- నగదు, చీరలు పంపిణీ
- మద్యం షాపుల వద్ద క్యూ
- గుంభనంగా ఓటరు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ, కంచికచర్ల

సుమారు నెల రోజులుగా నిరాటంకంగా సాగిన ఎన్నికల ప్రచారానికి శనివారంతో తెరపడింది. ఈనెల 13వ తేదీ ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఎన్నికల నిబంధనల ప్రకారం.. సాయంత్రం 6 గంటల తర్వాత ఎలాంటి ప్రచారానికి అనుమతి లేదు. బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించటానికి వీల్లేదు. దీంతో 6 గంటల సమయం కాగానే, మైకులు, సౌండ్ బాక్సులతోపాటు అన్ని రకాలు ప్రచారాలు బందయ్యాయి. ప్రచారంలో ఆయాపార్టీల అగ్రనేతలు సుడిగాలి పర్యటనలు చేశారు. చివరి రోజు ప్రచారం హోరాహోరీగా సాగించారు. పలు నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించారు. ప్రచార గడువు ముగియడంతో గత కొద్ది రోజులుగా హోరెత్తిన మైకులు, డీజే లు మూగబోయ్యాయి. అభ్యర్థులు ఎన్నికల్లో తాము గెలిస్తే చేసే అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. అధినేతల సభలకు అన్ని పక్షాలు భారీ జన సమీకరణ చేయడంతో ఓటర్ల నాడి అంతుచిక్కడం లేదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు గుంభనంగా ఉండటంతో ఓటరు నాడీ తమకు అనుకూలంగా ఉందంటూ ఆయా పార్టీల నేతలు చెప్పుకుంటున్నారు.

ప్రలోభాలపర్వం

ఎన్నికల ప్రచారం ముగియక ముందే వైసిపి, టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు ప్రలోభ పర్వానికి తెరతీశాయి. ఆయా పార్టీల నేతలు డబ్బుల పంపిణీపై దృష్టి (మిగతా 2లో)



మద్యం షాపుల వద్ద క్యూ

ప్రచారం ముగింపు సమయానికే మద్యం షాపులను మూసివేశారు. శనివారం మద్యం అమ్మకాలకు చివరి రోజుకావడంతో అమ్మకాల షాపుల వద్ద మద్యం ప్రియులు బారులు తీరారు. పోలింగ్ అనంతరం షాపులు మళ్లీ తెరిచేందుకు అనుమతి ఉంది. దీంతో మద్యంబాబులు క్యూలో నిలబడి మద్యం కొనుగోళ్లు జరిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి డిల్లీరావు, సిపి రామకృష్ణ

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- అర్బన్‌లో 80, గ్రామీణ ప్రాంతాల్లో 90 శాతం పోలింగే లక్ష్యం
- ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ

ఈ నెల 13న ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. విజయవాడ స్టేట్ గెస్ట్‌హౌస్‌లోని సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయ ఎన్నికల మీడియా కేంద్రంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో కలెక్టర్ డిల్లీరావు, పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ పోలింగ్‌కు చేసిన ఏర్పాట్లను వివరించారు. శనివారం నిర్వహించిన పోలింగ్ స్టేషన్లకు సిబ్బందిని అనుసంధానించే ర్యాండమైజేషన్‌కు అనుగుణంగా ఆదివారం 1,792 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి పోలింగ్ పార్టీల ఏర్పాటుతో పాటు నియోజకవర్గాల వారీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా ఈవీఎం, ఇతర పోలింగ్ మెటీరియల్ పంపిణీ జరుగుతుందన్నారు. పోలింగ్ మెటీరియల్‌కు, సిబ్బందికి ఎలాంటి కొరత లేదని.. 13 వేల మందికి పైగా సిబ్బందిని, మెటీరియల్‌ను తరలించేందుకు జీపీఎస్ అనుసంధానం చేసిన 459 వాహనాలను ఉపయోగించనున్నట్లు తెలిపారు. 176 సెక్టార్ల పరిధిలోని 186 రూట్లను ఏర్పాటు చేశామని.. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల కల్లా పోలింగ్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ (మిగతా 2లో)

కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్‌రూమ్‌ల పరిశీలన

3

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

కృష్ణాజిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి



వార్త 5లో



సెంట్రల్‌లో పీట్టం ఎవరికో ?

- అసమ్మతి గ్రూపులతో వైసిపి, టిడిపి అభ్యర్థులు వెలంపల్లి, బొండా సతమతం
- ప్రజా ఉద్యమాలతో తలలో నాలుకగా సిపిఎం అభ్యర్థి బాబూరావు

... కథనం మధ్య పేజీలో

ఓట్ల 'పండుగ'కు పయనం

• టోల్‌గేట్ల వద్ద రద్దీ • బస్టాండ్, రైల్వేస్టేషన్లు కిటకిట

ప్రజాశక్తి - విజయవాడ, కంచికచర్ల

ఈ నెల 13న జరిగే ఓట్ల 'పండుగ'కు ఓటర్లు తెలంగాణా నుండి ఆంధ్రాలోని తమ తమ స్వస్థలాలకు పయనమయ్యారు. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ బాగా పెరిగిపోయింది. టోల్‌గేట్ల వద్ద ట్రాఫిక్ స్తంభించింది. విజయవాడ బస్టాండ్, రైల్వేస్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. సొంతూళ్లలో ఓటువేసేందుకు హైదరాబాద్ నుండి ఆంధ్రావైపు ఓటర్లు ప్రయాణాలు సాగిస్తున్నారు. శని, ఆదివారంతోపాటు, పోలింగ్ రోజున సోమవారం కూడా సెలవు కావటంతో ఓటు హక్కు వినియోగించుకునేందుకు కుటుంబ సభ్యులతో సహా బయలుదేరారు. దీంతో శనివారం తెల్లవారుజాము నుండి హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ భారీగా పెరిగింది. ఆర్‌టిసి బస్సులతో పాటు ప్రైవేటు ట్రావెల్స్ సర్వీసులను కూడా పెంచారు. హైదరాబాద్ నుండి కోదాడ వరకు కొర్లపహాడ్, పంతంగి టోల్ ప్లాజాల వద్ద, ఆంధ్ర ప్రాంత సరిహద్దులో గరికపాడు చెక్ పోస్టు నుండి జగ్గయ్యపేట, నందిగామ, కంచికచర్ల మీదగా విజయవాడ వరకు జాతీయ రహదారిపై వాహనాలు పరుగులు పెట్టాయి. తెలంగాణలోని టోల్ గేట్లతో పాటు ఆంధ్ర లోని చిల్లకల్లు, కీసర టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. ఈఎన్నికలను రాజకీయ పార్టీలతోపాటు ఓటర్లు కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకోవటంతో ప్రాధాన్యత ఏర్పడిందని విశ్లేషకులంటున్నారు.

పిఎన్ బస్టాండ్, రైల్వేస్టేషన్ కిటకిట

విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, రైల్వే స్టేషన్ కిటకిటలాడుతున్నాయి. వేలాది మంది ప్రయాణికులతో రద్దీ ఏర్పడింది. రైల్వేస్టేషన్‌లోని ప్రతి ప్లాట్ ఫారమ్ వేలాది మందితో నిండిపోయింది. ఈ పరిస్థితి గత రెండు రోజుల నుంచి ఉంది. అత్యధిక మంది హైదరాబాద్ వైపు నుంచి (మిగతా 2లో)



విజయవాడ పండింట్ నెహ్రూ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

కీసర టోల్‌గేట్ వద్ద బారులు తీరిన వాహనాలు



మొదటిపేజీ తరువాయి

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

స్టేషన్లకు చేరుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ప్రతి పోలింగ్ ప్రాంతంలో తాగునీరు, మరుగుదొడ్లు, నీడ, కుర్చీలు, చక్రాల కుర్చీలు, ప్రాథమిక చికిత్స తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 1,200 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం 6 తర్వాత కూడా పోలింగ్ జరిగే అవకాశమున్నందున లైటింగ్ ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ స్టేషన్లకు ఓటర్లు మొబైల్ ఫోన్లు తీసుకురావొద్దని సూచించారు. పోలింగ్ స్టేషన్‌లో మొదట పార్లమెంటు నియోజకవర్గ ఓటింగ్ కంపార్ట్‌మెంట్ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గ ఓటింగ్ కంపార్ట్‌మెంట్ ఉంటాయన్నారు. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలో 17 మంది, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 20 మంది పోటీలో నిలవడంతో ఈ నియోజకవర్గాల్లో రెండు బ్యాలెట్ యూనిట్లు ఉపయోగించనున్నట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు సహాయ కేంద్రం సేవలందిస్తుందన్నారు. జిల్లాలో దాదాపు 17 లక్షల 4 వేల వరకు ఓటర్లు ఉండగా.. 16 లక్షల 86 వేల వరకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (వీఐఎస్)లను పంపిణీ చేసినట్లు తెలిపారు. వివిధ కారణాల వల్ల వీఐఎస్ పంపిణీ జరగని వారి సమాచారంతో ఏఎస్‌డీ (ఆబ్సెంటీ, షిఫ్టెడ్, ఎక్స్‌పైర్డ్, డూప్లికేట్) జాబితాలను పోలింగ్ స్టేషన్ల వారీగా తయారు చేయడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో మీడియా సహకారమందించాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు.జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు, రీపోలింగ్‌కు ఆస్కారం లేకుండా ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. గుర్తించిన పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. 65–70 శాతం పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 100 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందన్నారు. పోలింగ్ స్టేషన్లలో సీపీఎఫ్ యేతర వీడియోగ్రఫీ వంటి ఏర్పాట్లు ఉంటాయన్నారు. ఈవీఎంలకు సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే 15 నిమిషాల సమయంలో సరిదిద్దేందుకు అనువుగా ఏర్పాట్లు చేశామని.. సెక్టార్ అధికారులు, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు (ఏఎల్‌ఎంటీ)లతో పాటు ప్రతి నియోజకవర్గంలో ముగ్గురు చొప్పున బెల్ ఇంజనీర్లు అందుబాటులో ఉంటారన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు నియోజకవర్గాలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ జరిగిన చోటే రిసెప్షన్ కేంద్రాలు ఉంటాయని.. అక్కడి ఇంటర్మీడియెట్ స్ట్రాంగ్‌రూమ్‌ల్లో ఈవీఎంలను భద్రపరచడం జరుగుతుందన్నారు. అదే విధంగా విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, విజయవాడ ఈస్ట్, మైలవరం నియోజకవర్గాలకు సంబంధించి నోవా, నిమ్రా కళాశాలల్లో స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నోవా, నిమ్రా కళాశాలల్లో 27 స్ట్రాంగ్ రూమ్‌లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపునిచ్చారు. ఓటర్లను జాగతం చేసేందుకు ఇప్పటికే వివిధ స్వీప్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అర్బన్‌లో 78–80 శాతం వరకు, గ్రామీణ ప్రాంతాల్లో 88–90 శాతం వరకు పోలింగ్ జరుగుతుందని ఆశిస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : సిపి రామకష్ణ

జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ.. వివిధ శాఖలతో సమన్వయంతో పనిచేస్తోందని, జిల్లా కలెక్టర్ సహకారంతో పకడ్బందీ కార్యాచరణను అమలుచేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకష్ణ తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో 144 సెక్షన్ అమలుతో పాటు అన్ని లిక్కర్ దుకాణాలు మూసివేసి ఉంటాయన్నారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించినా, నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 332 లొకేషన్స్‌ను క్రిటికల్‌గా గుర్తించడం జరిగిందని.. అదే విధంగా 267 లొకేషన్లను శాంతిభద్రతల పరంగా క్రిటికల్‌గా గుర్తించామని.. ఈ ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్, సీఐఎస్‌ఎఫ్, నాగాలాండ్ స్పెషల్ పోలీస్ తదితర సిబ్బందిని నియమించనున్నట్లు తెలిపారు. 400 వరకు స్ట్రైకింగ్ ఫోర్స్ పనిచేయనున్నట్లు తెలిపారు. 5 వేల మందికి పైగా పోలీస్ సిబ్బంది, 13 కంపెనీల ఆర్మ్డ్ ఫోర్స్‌తో పాటు 1,300 మంది ఎన్‌ఎస్‌ఎస్, 100 మంది ఎన్‌సీసీ వాలంటీర్లు కూడా సేవలందించనున్నట్లు వివరించారు. జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా పూర్తిచేయడంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పోలీస్ కమిషనర్ రామకృష్ణ పేర్కొన్నారు.

గప్‌చిప్

సారించారు. కొన్ని నియోజకవర్గాల్లో ఆయా పార్టీల అభ్యర్థులు ఓ అంగీకారానికి వచ్చి ఓటరుకు వెయ్యి రూపాయలు చొప్పున పంపిణీ చేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో రూ.3 వేలు, రూ.2500, రూ.2 వేలు పంపిణీ చేస్తున్నారు. మద్యం కూడా భారీగా పంపిణీ అవుతోంది. మరికొన్ని నియోజకవర్గాల్లో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో వీటి పంపిణీ పూర్తయింది. ఇప్పటికే ఎన్నికల ప్రచారం, రోడ్ షోల సందర్భంగా జనాన్ని సమీకరించినందుకు మద్యాన్ని ఏరులై పారించారు. సోమవారం పోలింగ్ కావటంతో ఓటర్లకు విచ్చలవిడిగా మద్యం పంపిణీ చేస్తున్నారు. ఇందుకుగాను తెలంగాణాతోపాటు గోవా నుండి నాసిరకం మద్యాన్ని దిగుమతి చేసుకున్నట్లు తెలిసింది. రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది కల్లుగప్పి అర్ధరాత్రి సమయాల్లో వాహనాలు, గోనె సంచుల ద్వారా మద్యం సీసాలు రవాణా చేసి గ్రామాల్లో బూత్‌లవారీగా పంపిణీకి రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. ఒక్కో నియోజకవర్గంలోనే కోట్లాది రూపాయల విలువచేసే మద్యం దిగుమతి అయినట్లు తెలిసింది. అలాగే పోటాపోటీగా ఓట్లు కొనుగోలు చేస్తున్నారు. అలాగే బూత్ కన్వీనర్లకు, పోలింగ్ ఏజెంట్లకు, స్థాయిని బట్టి కింది స్థాయి నాయకులకు ప్యాకేజీల రూపంలో పెద్ద మొత్తంలో పంపిణీ చేసినట్లు తెలిసింది. అయినా అధికారులెవరూ నిలువరించలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి.

ఓట్ల 'పండుగ'కు పయనం

ఆంధ్రాలోని ఉత్తరాంధ్ర, గోదావరి, కృష్ణా జిల్లాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు బస్‌స్టేషన్‌కు చేరుతున్నారు. అయితే ఆర్టీసి సర్వీసులు, ప్యాసింజర్ రైళ్లు తగినరీతిలో అందుబాటులో లేకుండాపోయాయి. ఇదే అదనుగా భావించి ప్రైవేటు ట్రావెల్స్‌కు, కార్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ప్రైవేటు ట్రావెల్స్ వారు సాధారణ టికెట్ ధరపై రెండింతలు గుంజుతున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు చేరుకునేందుకు ఒక్కొక్కరికి కనీసంగా రూ.1000 అవుతోంది. అనేక మంది రెండు మూడు రోజుల నుండి ఆర్‌టిసి సర్వీసులకు ఆన్‌లైన్లో టికెట్ రిజర్వు చేసుకున్నారు. ఆర్‌టిసి సూపర్ లగ్జరీ, అమరావతి, ఓలా బస్సులకు గిరాకీ విపరీతంగా పెరిగింది. ఈ బస్సుల టికెట్ ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయి. అయితే వేలాది మంది ప్రయాణీకులు చార్జీల భారం ఎన్నికల్లో పోటీ చేస్తున్న కొన్ని పార్టీల అభ్యర్థులు భరిస్తున్నట్లు తెలిసింది. అభ్యర్థులు సుదూర ప్రాంతాల నుండి కూడా ఓటర్లను రప్పించే పనిలో ఉన్నారు. తమకు తప్పకుండా ఓటు వేస్తారనుకున్న వారిని ఎంత ఖర్చయినా భరించి తీసుకొస్తున్నారు. వారికి ప్రత్యేక రవాణా సదుపాయాలను భరిస్తున్నారు. బస్సుల కొరత కారణంగా విజయవాడ నగరంలో నడుపుతున్న ఆర్టీసి సర్వీసులను కూడా హైదరాబాద్ వైపు మళ్లిస్తున్నారు. అన్ని సర్వీసులను నాన్‌స్టాఫ్‌గా మార్చివేసి, ఆర్టీసి అధికారులు ప్రయాణికుల సహనాన్ని పరీక్షించే పనిలో ఉన్నారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, రాయచూర్, కర్ణాటక తదితర ఇతర రాష్ట్రాల నుంచి ఎన్‌టిఆర్ జిల్లాలోని విజయవాడ, కృష్ణాజిల్లాలోని బందరు, ఇతర గ్రామాలకు, ఏలూరు, గన్నవరం, రాజమండ్రి, అమలాపురం, రావులపాలెం, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు వెళ్లే వారితో పిఎన్ బస్‌స్టేషన్ నిండిపోయింది. హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రయాణికులను తరలించడానికి ఈ నెల 11న 209 సర్వీసులను, 12న 121 సర్వీసులు, ఈనెల 9న 113 స్పెషల్ సర్వీసులను ఏర్పాటు చేసినట్లు పిఎన్ బస్‌స్టేషన్ డిప్యూటీ సిటిఎం బషీర్ అహ్మద్ ప్రజాశక్తికి వివరించారు. రోజు వారీ షెడ్యూల్ సర్వీసులు 225 (80 ఎపి, మరో 145 తెలంగాణా సర్వీసులు)తో పాటు ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నట్లు వివరించారు. సుదూరు ప్రాంతాల నుంచి విజయవాడ వచ్చిన ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు మరో 25 సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు. అలాగే పోలింగ్ ముగిసిన తర్వాత కూడా రెండు మూడు రోజులపాటు ఈ ప్రాంతం నుంచి ప్రయాణికులను తరలించేందుకు కూడా ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. కొంతమంది తమ సొంతవాహనాల్లో సొంతూళ్లకు పయనమయ్యారు.



సమరశీల పోరాట యోధుడు

చల్లపల్లి నారాయణరావు

నేడు 74వ వర్ధంతి

ప్రజాశక్తి – చల్లపల్లి

కృష్ణాజిల్లా దివి తాలూకాలో చల్లపల్లి జమిందారుకి 77 గ్రామాలలో 17,540 ఎకరాల భూమి ఉండేది. ఆయనను ఎదిరించి చల్లపల్లి జమిందారుని కూల్చడానికి, దున్నేవానికి భూమి కోసం సాగిన చారిత్రాత్మక పోరాటంలో ప్రాణబలిదానం చేసిన 44 మందిలో కామ్రేడ్ చల్లపల్లి నారాయణరావు ఒకరు. చల్లపల్లి నారాయణరావును కాల్చేసి నేటికి 74 సంవత్సరాలు అయింది. 1930–32 మధ్య చదువుకునే రోజుల్లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనేందుకు చదువుకు స్వస్తి చెప్పారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయి రెండేళ్లు కఠిన కారాగార శిక్ష అనుభవించారు. జైల్లో ఉండగా పుచ్చలపల్లి సుందరయ్య, పోలిపెద్ది నరసింహమూర్తితో పరిచయం ఏర్పడి కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షించబడ్డారు. నారాయణరావు మొదట కాంగ్రెస్‌లోనూ, కాంగ్రెస్ సోషల్ పార్టీలోనూ సభ్యుడిగా చేరి 1939లో కమ్యూనిష్టు పార్టీ సభ్యత్వం పొందారు. 1937లో జమీందారు వ్యతిరేక పోరాటాలు ఉవ్వెత్తున లేచాయి. దివి తాలూకాలో జమిందారు వ్యతిరేక పోరాటంలోకి రైతాంగాన్ని సమీకరించారు. కామ్రేడ్ చలసాని వాసుదేవరావు, కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి నాయకత్వంలో జరిగిన 136 రోజుల రైతు రక్షణ యాత్రలో పాల్గొన్నారు. దివితాలూకాలో కామినేని వెంకటప్పయ్య, గొర్రెపాటి వెంకటప్పయ్య, చల్లసాని వాసుదేవరావు, వల్లభనేని కాశీ విశ్వనాథం, చండ్ర రాజేశ్వరరావు, గుంటూరు బాపనయ్య, గన్నాధరావుతో కలిసి నారాయణరావు జమిందారుకు వ్యతిరేకంగా రైతాంగాన్ని సమీకరించడంలో ముందున్నారు. చల్లపల్లి జమిందారు హైస్కూలులో నారాయణరావు విద్యార్థి సంఘాన్ని నెలకొల్పారు. పూర్వ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసిన ఏటా పెద్ద ఎత్తున ఆటల పోటీలు వైజ్ఞానిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులలో రాజకీయ చైతన్యాన్ని కల్పించారు. 1942లో జమిందారు మంగళాపురంలో ముదరాజుల (పేద రైతుల) భూముల నుండి బయటకు వెళ్ళగొట్టి భూములు అమ్ముకునే ప్రయత్నం చేశారు. చల్లపల్లి నారాయణరావు, చండ్రరాజేశ్వరరావు గుంటూరు బాపనయ్య పేద రైతాంగానికి అండగా నిలిచి తీవ్రపోరాటం చేశారు. దివి తాలూకాలో కూలి సంఘాన్ని స్థాపించి కూలి, సామాజిక న్యాయం, భూముల రక్షణ తదితర సమస్యలపై అనేక పోరాటాలలో చల్లపల్లి నారాయణరావు ఇతర కామ్రేడ్లతో పాటు నాయకత్వం వహించారు. 1944లో అఖిల భారత రైతు మహాసభ పిలుపులో భాగంగా సుందరయ్య నాయకత్వంలో బందరు కాలువ తవ్వకానికి వందలాది మంది రైతులను నారాయణరావు సమీకరించారు. ఆహార ధాన్యాలను చౌకగా ఇవ్వాలని దివి తాలూకాలో జరిగిన ఆకలి యాత్రకు నాయకత్వం వహించారు. 1937లో గుడివాడ తాలూకా వెంట్రప్రగడలో జరిగిన జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలో జిల్లా అధ్యక్షునిగా చల్లపల్లి నారాయణరావు, కార్యదర్శిగా గుంటూరు బాపనయ్య ఎన్నికయ్యారు. 1947లో ఏప్రిల్ 10,11 తేదీల్లో గాజులంకలో జరిగిన ఉద్యమంలో చల్లపల్లి నారాయణరావు పాల్గొన్నారు. 1947లో ముఖ్యమంత్రి ప్రకాశం జారీ చేసిన ఆర్డినెన్సు ప్రకారం కమ్యూనిస్టు నాయకులను రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులను పెద్ద ఎత్తున అరెస్టు చేయటం ప్రారంభించారు. నారాయణరావు రహస్య జీవితం గడిపారు. భార్య సత్యవతిని అనేక నిర్బంధాలకు, అవమానాలకు గురి చేశారు. దివి తాలూకాలో నాగాయలంక మండలం తలగడదీవి కొత్తపాలెంలో రహస్యంగా ఉంటూ జ్వరంతో బాధపడుతున్న చల్లపల్లి నారాయణరావును, గోగినేని తాతయ్యను ఎట్టకేలకు పోలీసులు పసిగట్టి నిర్బంధించారు. 1950మే 12వ తేదీన తెల్లవారుజాము వరకు రోజంతా చిత్రహింసలకు గావించారు. అయినా సరే ఆయనతో ఒక్క రహస్యం కూడా చెప్పించలేకపోయారు. అదే రోజు అర్ధరాత్రి సమయాన ఇద్దరినీ పొలాల్లోకి తీసుకువెళ్ళారు రెక్కలు విరిచి చెట్లకు కట్టివేశారు. ఈ పోలీసు క్యాంపుకు నాయకుడు దుర్మార్గుడు డిఎస్పి పలనీయప్పన్.. నారాయణరావును కాల్చివేశాడు. పోలీసులు రక్తం చిందించిన ఆ దళితవాడలో నారాయణరావు, తాతయ్య పేరున స్థూపం నిర్మించారు. సిపిఎం పోరాటంతో 227 ఎకరాలలో 2500 కుటుంబాలతో నిర్మించిన పురానికి చల్లపల్లి నారాయణరావునగర్‌గా నామకరణం జరిగింది.

మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

ప్రజాశక్తి–విజయవాడ

స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ నియోజక వర్గ మైక్రో అబ్జర్వర్ల పరిచయ మరియు అవగాహన సమావేశంను మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైక్రో అబ్జతర్వర్ లు పోలింగ్ సమయం కన్నా 90 నిమిషాలు ముందు అనగా ఉదయం 5.30 కి చేరుకుని మాక్ పోల్ ని అబ్జర్వ్ చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో శాంతియుతం గా పోలింగ్ నిర్వహించటం లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైనదని, పోలింగ్ కేంద్రాలలో వసతులు పరిశీలించాలని, పోలింగ్ సమయంలో ఏమైనా ఇబ్బంది కలిగినచో ఆర్వోను గాని, పరిశీలకులకు తెలియచేయాలని కోరారు. పోలింగ్ ముగిసిన తర్వాత వారి రిపోర్ట్ ను తప్పనిసరిగా నిర్ణీత ప్రొఫార్మా లో సమర్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ లు లేవనెత్తిన సందేహాలకు సమాధానాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సుమన్, ప్రియాంక పాల్గొన్నారు.

చంద్రబాబు మాయమాటలు నమ్మొద్దు

- వైసిపి గుడివాడ ఎంఎల్ఎ అభ్యర్థి కొడాలి నాని

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ప్రజల ఆశీస్సులతో ఐదోసారి కూడా తప్పక విజయం సాధిస్తానని మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కొడాలి నాని సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం నందివాడ మండలం జొన్నపాడు గ్రామంలో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరికీ మంచి చేసిన సీఎం జగన్‌కు మద్దతుగా నిలుస్తూ, చంద్రబాబు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్రంలో రెండు సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోందని పెత్తందారులకు, పేదలకు మధ్య యుద్ధం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి పేదలకు పెన్షన్లు అందిస్తున్న వాలంటీర్ వ్యవస్థను ఆపేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మీద దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 2014లో కూటమి మేనిఫెస్టో పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేశారని, అప్పుడు అమలు చేయలేని హామీలు, ఇప్పుడు మళ్లీ అమలు చేస్తామని చెప్తున్నారని విమర్శలు గుప్పించారు. ఇప్పుడు సూపర్ సిక్స్ అంటున్నారని, ఆచరణ సాధ్యం కానీ మాయమాటలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో జడ్పిటిసి కందుల దుర్గాకుమారి, ఎంపిపి పెయ్యల ఆదాం, వైస్ ఎంపీపీలు కొప్పులు జయ రాజు, పూడి సుధాకర్, ఏపీ టూరిజం డైరెక్టర్ నగుళ్ళ సత్యనారాయణ, కృష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, కృష్ణాజిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షుడు మలిరెడ్డి రవి రెడ్డి, గుడివాడ నియోజకవర్గం బూత్ కమిటీ ప్రెసిడెంట్ బట్టిపాటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు గోవాడ నిర్మలకుమారి, వెన్న ప్రభావతి పాల్గొన్నారు.



జొన్నపాడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న కొడాలి నాని



ప్రచారం నిర్వహిస్తున్న బుద్ధప్రసాద్, బాలశౌరి

కూటమి అభ్యర్థుల రోడ్ షో

ప్రజాశక్తి-చల్లపల్లి : కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు రామనగరం నుండి శనివారం కూటమి బలపరిచిన బల పరిచిన మచిలీపట్నం పార్లమెంట్ జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభసభ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్‌లు నిర్వహించిన రోడ్ షో కు విశేష ఆదరణ లభించింది. తెలుగు తమ్ముళ్ళు, జన సైనికులు రోడ్ షోలో కదం తొక్కారు. అడుగడుగునా దుస్సాలువాలు, బొకేలు, పూలమాలల తో సత్కారాలు అందుకున్నారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈరోడ్ షో చల్లపల్లి దళితవాడ, ఎస్టీ కాలనీ, బైపాస్ రోడ్, కోమలా నగర్, నారాయణ రావు నగర్, అగ్రహారం మీదుగా ప్రధాన సెంటర్, బందరు రోడ్, పొట్టి శ్రీరాములు వీధి, బస్టాండ్ సెంటర్, పడమర వీధిలో అట్టహాసంగా సాగింది కార్యక్రమంలో జనసైనికులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న యార్లగడ్డ వెంకట్రావు

రామవరప్పాడులో యార్లగడ్డ ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు విజయవాడ రూరల్ మండలం రామవరపాడు గ్రామంలో శనివారం ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని సమస్యలను తెలుసు కుంటూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, సాగునీరు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూంల పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శనివారం ఎన్నికల కౌంటింగ్ కేంద్రం కృష్ణా విశ్వవిద్యాలయం సందర్శించి వివిధ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించారు. కృష్ణ విశ్వవిద్యాల యంలో వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన స్ట్రాంగ్ రూములలో పోలింగ్ అనంతరం ఈవీఎంలు భద్రపరిచేందుకు అసెంబ్లీల వారీగా వేరువేరు మార్గాలు ఏర్పాటుకు అవసరమైన బార్కేడింగ్ పనులు కలెక్టర్ పరిశీలించారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి పార్లమెంటు, అసెంబ్లీ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాగా, వీటన్నిటిని అనుసంధానించి ఏర్పాటు చేసిన టీవీలలో కలెక్టర్ వీక్షించారు. ఎన్నికల పరిశీలకులు కూడా వీక్షించేందుకు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అభ్యర్థులు వారి ప్రతినిధులు పరిశీలించేందుకు డిస్ప్లే రూములు కలెక్టర్ పరిశీలించి వెంటనే టీవీలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచేందుకు నియోజకవర్గాల వారి రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఏఎస్పి లు జి.వెంకటేశ్వరరావు, ఎస్వీడి ప్రసాద్, ఏడి సర్వే మనిషా త్రిపాఠి, పంచాయతీరాజ్ ఎస్ఈ విజయకుమారి, జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ(ఆర్టీసీ), డ్వామా పిడీజివి సూర్యనారాయణ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



సౌకర్యాలు పరిశీలిస్తున్న కలెక్టర్ డికె బాలాజీ

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎన్నికల కౌంటింగ్ సమీపిస్తున్న వేళ ఇంకా వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. శనివారం నాగాయలంక మండల పరిధిలోని పర చివర గ్రామపంచాయతీ శివారు బిల్లీ గ్రహం నగర్ కు చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ నాయకులు మాజీ సర్పంచ్ దాసి జీవరత్నం, గుంటూరు సురేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి లో చేరారు. శనివారం వారంతా అవనిగడ్డ వైసిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు సమక్షంలో పార్టీలో చేరగా వారికి రమేష్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి ఎస్సి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలకుర్తి రమేష్ సూచనలతో జనసేన, టిడిపి సానుభూతిపరులైన తాము ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలు ఆయన చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మాజీ సర్పంచ్ నలకుర్తి రమేష్, మాజీ సర్పంచ్ సైకం బాబురావు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రమేష్ బాబు

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మరో 48 గంటల్లో ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో నియోజక వర్గంలో ఏ టువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యగా డి.ఎస్.పి పి మురళీధర్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అవనిగడ్డ నియోజకవర్గ కేంద్రాల్లో సిఐఎస్ఎఫ్ దళాలు బ్లాక్ మార్చ్ నిర్వహించాయి. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల నియమ నిబంధ నవళిని తూచా తప్పకుండా ప్రతి ఒక్కరూ పాటించాలని, సెక్షన్ 144 అమల్లో ఉన్నందున దానిని గమనించి ప్రజలు మసులుకోవాలని డిఎస్పి చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐ త్రినాథ్ ఎస్సై జి రమేష్ సిబ్బంది కూడా పాల్గొన్నారు





పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : తమ కళాశాల పూర్వ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించటం ఎంతో గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు అన్నారు. స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వివిధ వత్తుల్లో స్థిరపడిన విద్యార్థులు నేటి తరం వారికి ఆదర్శంగా ఆసరాగా నిలబడాలని కోరారు. అలాగే పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కళాశాలలో ఎన్నో జీవితపాఠాలను నేర్చుకున్నామని, అవి వారి భవిష్యత్తు విజయ సాధనకు మెట్టుగా ఉపయోగపడు తున్నాయని తెలిపారు. చదువుకున్న విద్యాసంస్థను మర్చిపోలేమని కళాశాల అభివద్ధికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటామని తెలిపారు. పాల్గొన్న ప్రతి విద్యార్థికి గుర్తుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు బి అవినాష్ కుమార్,పి దుర్గా శ్రీనివాస్,ఎం సాయి ధాత్రి, డి లావణ్య, వి భవ్య, టి. కుందన, సిహెచ్ జోషి, మరియు అధ్యాపకులు డాక్టర్ ఎస్ కె అమీనాబీ, డాక్టర్ టి ప్రశాంతి, డాక్టర్ బి మోహన్ గాంధీ, బి సత్య శ్రీ, టి శ్రావణి పాల్గొన్నారు.

నర్సు వజ్రకుమారికి సత్కారం

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం మండలం, చిన్న అవుటపల్లి పిన్నమ నేని సిద్ధార్థ వైద్య హాస్ప టల్‌లో అంతర్జా తీయ నర్సింగ్ డేను పురస్క రించుకొని శని వారం సీనియర్ నర్స్ టి.వజ్ర కుమారి సేవలను గుర్తించిన హాస్పి టల్ నర్సింగ్ స్టాఫ్, వైద్య బందం, కళాశాల యాజమాన్యం అవార్డును బహుకరిస్తూ, దుశాల్వ, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా డిజి చదలవాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ హాస్పిటల్‌లో రోగులకు అత్యుత్తమ సేవనందిస్తున్న నర్సులను కొనియాడారు. నర్సింగ్ డే సందర్భంగా వారికి శు భాకాంక్షలు తెలియజేస్తూ, నర్సింగ్ డే యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డిజి చదలవాడ నాగేశ్వరరావు, ఏఓ సుబ్బా రావు, ప్రిన్సిపాల్ ఎంవి భీమేశ్వర్,నర్సింగ్ సూపరింటెండెంట్ కె ప్రసన్న వాణి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా కళ్యాణి, నర్సింగ్ స్టాఫ్ ,కళాశాల యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



టి.వజ్ర కుమారిని సత్కరిస్తున్న దృశ్యం

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి నిర్వహించారు. శనివారం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో మోటుపల్లి శ్రీరామప్రసాద్ కార్యాలయం వద్ద శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉప్పల వెంకటేశ్వరరావు 3వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు ఉప్పల ప్రద్యుత్‌బాబు సహకారంతో ఉచితంగా మజ్జిగ పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిపురనేని కోటేశ్వరరావు, సూరం చలపతిరావు, చెరుకూరి రాంబాబు, ఎం.రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.



ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
ఆదివారం
12 మే 2024



వర్ల కుమార్ రాజా ప్రచారం



ప్రజాశక్తి-పెదపారుపూడి : బిజెపి, జనసేన బలపరిచిన పామర్రు కూటమి అభ్యర్థి వర్ల కుమార్ రాజా ఎన్నికల ప్రచార రోడ్ షో ఎలమర్రులో శనివారం కోలాహలంగా సాగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), సురపునేని వెంకట సత్యనారాయణ, పునుగొల్లు వెంకటరత్న ప్రసాద్(పాపాయి), ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





ప్రజలకు అభివాదం చేస్తున్న బాబూరావు

కవి గళం

మేలుకో ఓటరా !

విసురుతారు వలలు
చూపుతారు వగలు
నమ్మినావ మునిగేవు నట్టేట
మేలుకోరా పౌరుడా!
భవితవ్యం నీదని తెలుసుకోరా!

నోటు కోసం నీవు ఆశపడితివ
ఐదేండ్లు నీవు బానిసవేరా!
నోటు తీసుకుని ఓటమ్మితే
నిన్ను నీ బిడ్డలను వేలమేస్తారురా!

గతం గడిపావు
వర్తమానం చూసావు
భవితవ్యం నీ ముందుందది
ఎన్నుకోరా భరత ఓటర
నీదు ఓటుతో నిస్వార్థ నేతను

అమలు చేయలేని
ఆశల వలవేసి
అధికార వ్యామోహంతో
వాగ్దానాల వల విసురుతారు
వలలో పడ్డావో
వదిలేసి వెళతారు

నోటు మాటున ఓటెయ్యకు
ప్రజాస్వామ్యాన్ని కాటెయ్యకు
ఎన్నుకోరా భారతీయుడా!
మచ్చలేని మంచి నేతను

- కంకట సుబ్బారావు



సెంట్రల్‌లో పట్టం ఎవరికో..?

- అసమ్మతి గ్రూపులతో వైసిపి, టిడిపి అభ్యర్థులు వెలంపల్లి, బొండా సతమతం
- ప్రజా ఉద్యమాలతో తలలో నాలుకగా సిపిఎం అభ్యర్థి బాబూరావు







ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఎన్నికలు ఆసక్తిగా మారాయి. ఈనెల 13న జరిగే పోలింగ్‌కు ప్రచారం ముగిసింది. ఇక్కడ నుంచి ప్రధానంగా వైసిపి, టిడిపి, సిపిఎం పోటీలో ఉన్నాయి. వైసిపి తరుపున పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్‌ఎ, ఆపార్టీ జిల్లా అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాస్, బిజెపి, జనసేన మద్దతుతో టిడిపి అభ్యర్థిగా ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎంఎల్‌ఎ బొండా ఉమామహేశ్వరరావు పోటీ చేస్తుండగా, కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ ఆద్మీ తదితర ఇండియా వేదిక పార్టీలు బలపరిచిన సిపిఎం అభ్యర్థిగా ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు రంగంలో ఉన్నారు. ఆయా పార్టీల అభ్యర్థులు తమ తమ ప్రచారాలను ఉధృతంగా సాగించారు. ఊరేగింపులు, రోడ్ షోలు, బైక్ ర్యాలీలు, బహిరంగ సభలు, ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తూ వీధివీధికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ నియోజకవర్గంలో రెండు లక్షల 70 వేల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో అత్యధిక మంది మహిళా ఓటర్లే. 2009లో ఏర్పడిన నియోజకవర్గంలో ప్రస్తుతం నాలుగోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ సిట్టింగ్ వైసిపి ఎంఎల్‌ఎగా ఉన్న మల్లాది విష్ణు నియోజకవర్గం ఏర్పడిన తొలి నాడు 2009లో కాంగ్రెస్ తరుపున పోటీ చేసి ఎంఎల్‌ఎగా ఎన్నికయ్యారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో జరిగిన ఎన్నికల్లో టిడిపి తరపున బొండా ఉమామహేశ్వరరావు గెలుపొందారు. 2019లో వైసిపి తరుపున మళ్లీ మల్లాది విష్ణు పోటీ చేసి గెలుపొందారు. గత ఎన్నికల్లో ఆయన బోండా ఉమాపై కేవలం 25 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అయితే ప్రస్తుత ఎన్నికల్లో వైసిపి అధిష్టానం మల్లాదిని కాదని, వెలంపల్లి శ్రీనివాస్‌ను రంగంలోకి దింపింది.

వైసిపి, టిడిపి అభ్యర్థులకు తొలి నుంచి అసమ్మతి బెడద వీడలేదు. ప్రస్తుత సిట్టింగ్ ఎంఎల్‌శ్రీ మల్లాది విష్ణు, ఆయన అనుయాయులు వైసిపి అభ్యర్థి వెలంపల్లికి సహకారం అంతంతమాత్రంగానే ఉంది. వెలంపల్లి గెలిస్తే తన రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకం అవుతుందనే ఆందోళన మల్లాది విష్ణులో ఉందనే ప్రచారం సాగుతోంది. ఇప్పటి వరకు వారిద్దరూ కలిసి ప్రచారం చేసింది కూడా తక్కువే. ఈ నేపథ్యంలో వెల్లంపల్లి డబ్బు రాజకీయాలనే నమ్ముకుని ప్రచారం సాగిస్తున్నారు. అంతేగాక తనను గెలిపిస్తే చేయబోయే పనుల గురించి ప్రజలకు ఏవిధమైన హామీ ఇవ్వలేకపోతున్నారు. తీవ్ర అసమ్మతి మధ్య కొత్తగా నియోజకవర్గంలోకి అడుపెట్టిన వెలంపల్లికి సెంట్రల్ నియోజకవర్గ ప్రజలు ఏమేరకు ఆదరిస్తారో చూడాలి. మరోవైపు టిడిపి అభ్యర్థి బొండా ఉమాను కూడా అసమ్మతి బెడద వెన్నాడుతూనే ఉంది. ఆయనను వెన్నంటి ఉండే అత్యంత సన్నిహితులు అనుకునే కొందరు మాజీ టిడిపి కార్పొరేటర్లు, నేతలు...ఉమాకు దూరమయ్యారు. మాజీ కార్పొరేటర్లు గండూరి మహేష్, మాజీ కార్పొరేటర్ భర్త కోసూరు సుబ్రహ్మణ్యం (మణి), మరికొందరు ఎన్నికలకు కొద్దిరోజుల ముందే సిఎం సమక్షంలో వైసిపిలో చేరారు. అంతేగాక బిజెపితో జతకట్టడంతో ముస్లిం మైనారిటీలు, దళితుల ఓట్లు ఏ మేరకు టిడిపికి పడతాయనే సందేహం ఆ పార్టీని గందరగోళంలో పడేస్తోంది. బొండా ఉమాను ఈ అంశం ఆందోళనకు గురిచేస్తూనే ఉంది. ఇటీవల సిఎంపై జరిగిన రాయి దాడి ఘటన కూడా ఆయనకు తీవ్ర తలనొప్పిగా తయారైంది. దీంతో టిడిపి అభ్యర్థి బొండా కూడా డబ్బు రాజకీయాలనే నమ్ముకున్నారు.

45 ఏళ్ల ప్రజా జీవితం బాబూరావుది

- మచ్చలేని రాజకీయ ప్రస్థానం
- ఉద్యమాలే ఊపిరి...ప్రజా సేవే కర్తవ్యం...

ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితులు, సమీకరణల నేపథ్యంలో ఇండియా వేదిక తరపున పోటీలో ఉన్న సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగించారు. రాజకీయాల్లో ఆయన 45 ఏళ్ల రాజకీయ ప్రస్థానం ఎటువంటి మచ్చలేకుండా సాగింది. 1962 ఏప్రిల్ 24న మధ్య తరగతి కుటుంబంలో వరలక్ష్మి, బాల నాగేశ్వరరావు దంపతులకు రెండో కుమారుడిగా కృష్ణాజిల్లా (ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా) విజయవాడలో జన్మించిన ఆయన మాంటిస్సోరి పాఠశాలలో విద్యనభ్యసించారు. నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమో ఇన్ మెకానికల్ ఇంజినీరింగ్‌ను డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణులయ్యాలైన ఆయన 1978 -1981లో ఎస్‌ఎఫ్‌ఐలో చేరారు. 1979-80లో కళాశాల విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఆర్ట్స్ సెక్రటరీగా, 1980-81లో ప్రధాన కార్యదర్శిగా, 1981లో ఎస్‌ఎఫ్‌ఐ విజయవాడ నగర కార్యదర్శిగా ఎన్నికై పదహారేళ్ల చిరు ప్రాయంలోనే 1981-82లో డిప్లమో హోల్డర్స్ అసోసియేషన్ తరుపున విద్యార్థులు జరిపిన 150 రోజుల చారిత్రాత్మక సమ్మెకు నేతృత్వం వహించారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికై, 1983 నుండి ఎస్‌ఎఫ్‌ఐ కృష్ణాజిల్లా కార్యదర్శిగా, ఉమ్మడి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యులుగా పనిచేసి విద్యార్థి, యువజన ఉద్యమాలకు నేతృత్వం వహించారు. ఈసమయంలోనే ఎస్‌సి సామాజిక తరగతికి చెందిన సునందను ఆదర్శ వివాహం చేసుకున్న ఆయనకు కుమారుడు ప్రభాత్ ఉన్నారు. బాబూరావు 1986లో మాస్కోలో జరిగిన అంతర్జాతీయ యువజనోత్సవాలకు భారతదేశం నుండి ప్రతినిధిగా హాజరయ్యారు. 1987లో సిఐటియు బాధ్యతలు స్వీకరించి విజయవాడ నగర ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యునిగా, అఖిల భారత కౌన్సిల్ సభ్యులుగా వ్యవహరించి కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై ఉద్యమాలు చేశారు. 1980లో సిపిఎం సభ్యత్వం తీసుకున్న ఆయన 18 ఏళ్ల పిన్న వయసులో సిపిఎం విజయవాడ నగర కమిటీ సభ్యునిగా, 21వ ఏట పార్టీ కృష్ణాజిల్లా (ఉమ్మడి కృష్ణాజిల్లా) కమిటీ సభ్యునిగా ఎన్నికైన ఆయన 2005 నుండి 2009 వరకు, ఆ తరువాత 2011 నుండి 2015 వరకు సిపిఎం విజయవాడ నగర కార్యదర్శిగా పనిచేసి ప్రజా సమస్యలపై జరిగిన పోరాటాలకు నేతృత్వం వహించారు. తన 29వ ఏట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యునిగా, 2015 ఫిబ్రవరిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా ఎన్నికై అప్పటి నుండి కొనసాగుతున్నారు. నిరాడంబర జీవితం సాగిస్తున్న ఆయన 1995లో విజయవాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా సిపిఎం అభ్యర్థిగా 23వ డివిజన్ నుండి, ఆనాటి 23, 24 డివిజన్లు, ప్రస్తుత 55వ డివిజన్ నుండి పోటీచేసి వరుసగా మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. 15 ఏళ్లపాటు కార్పొరేటర్‌గా ఉన్న ఆయన 13 ఏళ్లపాటు కార్పొరేషన్‌లో సిపిఎం ఫ్లోర్‌లీడర్‌గా, రెండేళ్లపాటు నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించి నిరంతరం నగరాభివృద్ధికి కృషి చేశారు. ప్రజా సమస్యలపై పోరాడినందుకు ఆయనపై పాలకులు గత పదేళ్లలో 73 అక్రమ కేసులు పెట్టారు. వీటిలో ఏ ఒక్క కేసూ ఆయన వ్యక్తిగతమైనది కాదు. అయితే 36 కేసులను కోర్టులు కొట్టేశాయి. 2009, 2014, 2019 ఎన్నికల్లో సిపిఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీచేసిన ఆయన ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ, ఆమ్‌ఆద్మీ తదితర ఇండియా వేదిక పార్టీలు బలపరచిన సిపిఎం అభ్యర్థిగా ఇదే నియోజకవర్గం నుండి మళ్లీ పోటీ చేస్తూ ప్రచారాన్ని ముగించారు.

సిపిఎంతోనే అభివృద్ధి సాధ్యం

- బైక్ ర్యాలీ, రోడ్ షోలో సిపిఎం సెంట్రల్ అభ్యర్థి బాబూరావు



ప్రజాశక్తి-విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్ : విజయవాడ సింగ్‌నగర్‌లోని కండ్రిక, పాయికాపురం, ప్రకాష్ నగర్ ,పైపుల్ రోడ్ సింగ్‌నగర్ ప్రాంతాలలో ఇండియా వేదిక బలపరిచిన సెంట్రల్ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబురావు శనివారం రోడ్ షో నిర్వహించారు. పోటెత్తిన కార్యకర్తలు, డప్పు వాయిద్యాలతో, మహిళలు కోలాటంతో కండ్రిక ప్రాంతమంతా ఎర్రజెండాలతో రెపరెపలాడాయి. కండ్రిగ ఫిష్ మార్కెట్ పైపుల రోడ్డు ప్రాంతాల్లో జరిగిన రోడ్ షోలో మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ టిడిపి వైసిపి లకు ఓట్లు వేస్తే బిజెపికి వేసినట్లు అన్నారు. విజయవాడ అభివద్ధి చెందాలంటే కమ్యూనిస్టులతోనే సాధ్యమన్నారు. టిడిపి, వైసిపి ప్రభుత్వాలకు ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. విజయవాడకు ఏం అభివద్ధి చేశారు అని ప్రజలను ఓట్లు అడుగుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో భూకబ్జాలు, స్వతంత్ర సమరయోధుల భూములు కొల్లగొట్టడం కోసం ప్రయత్నించారని అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం విజయవాడను అభివద్ధి చేయకుండా విస్మరించిం దన్నారు. సింగ్‌నగర్, రాజ రాజేశ్వరిపేటల, వాంబే కాలనీ, కండ్రిక రాజీవ్ నగర్ తదితర ప్రాంతాలలో వైసిపి టిడిపి ప్రభుత్వాలు ప్రజలకు ఏమి చేయలేదని విమర్శించారు. రాబోవు ఎన్నికల్లో బిజెపి టిడిపి వైసిపి ప్రభుత్వాలను ప్రజలు ఓడిస్తారని, సెంట్రల్ సిటీలో ఎర్రజెండా ఎగరవేస్తామని అన్నారు. ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ కార్యదర్శి బి రమణారావు ,అధ్యక్షులు కే దుర్గారావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కే శ్రీదేవి, డివిజన్ ఇంచార్జ్‌లు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హైలెట్‌గా నిలిచిన ఇండియా వేదిక బైక్ ర్యాలీ

బాబూరావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం నియోజకవర్గం వ్యాప్తంగా నిర్వహించిన బైక్ ర్యాలీ హైలెట్‌గా నిలిచింది. కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ ఆద్మీ, ఆర్‌జెడితో పాటు సిపిఎం శ్రేణులు వందల సంఖ్యలో విచ్చేసి, పెద్ద ఎత్తున నియోజకవర్గం మొత్త బైక్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను కలుపుతూ సాగిన ఈ బైక్ ర్యాలీలో ...మధ్య మధ్యలో ఓటర్లతో అభ్యర్థి బాబూరావు మాట్లాడుతూ ప్రచారాన్ని సాగించారు. కండ్రిక ప్రాంతంలో ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ రాధానగర్, ప్రజాశక్తి నగర్, రాజీవ్‌నగర్, సుందరయ్య నగర్, ప్రకాష్ నగర్, శాంతినగర్, వాంబేకాలనీ, కృష్ణా హోటల్ సెంటర్, లూనా సెం టర్, డాబా కొ ట్ల సెం ట ర్, సింగ్ నగర్ ప్లైఓవర్, అల్లూరి సీతారామరాజు బ్రిడ్జి, దేవి నగర్, మధురానగర్, సీతారామ్ పురం వంతెన లెనిన్ సెంటర్, గాంధీనగర్, కారల్ మార్క్స్ రోడ్డు, గవర్నర్‌పేట, కస్తూర్బాయిపేట, సూర్యారావుపేట తదితర ఏరియాల్లో బైక్ ర్యాలీ జరిగింది. సిపిఎం శ్రేణులు చేసిన నినాదాలు మారుమోగాయి. ర్యాలీకి ఆయా ప్రాంతాల్లో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ విజయవాడ ఎంపి అభ్యర్థి వల్లూరి భార్గవ్, నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, నగర నాయకులు గురునాథం, వేముల శ్రీను, సిపిఐ నాయకులు కెవి భాస్కరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాద్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, కె కళ్యాణ్, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నాయకులు కె.దుర్గారావు, పి కృష్ణ, సిహెచ్ శ్రీను, కాజ సరోజ, టి ప్రవీణ్, ఝాన్సీ, వై సుబ్బారావు, ఎస్‌కె పీరు, బి చిన్నారావు, బి లక్ష్మణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయని బిజెపిని గద్దె దింపుదాం

- సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు



మాట్లాడుతున్న ఆర్. రఘు, పక్కన సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గన్నవరం : బిజెపితో దోస్తీ కట్టిన టిడిపి జనసేన, రహస్యంగా మద్దతు పలికిన వైసీపీ పార్టీలకు ఎన్నికల తర్వాత ముప్పు తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు అన్నారు. ఇండియా వేదిక సిపిఐ కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు శనివారం ముస్తాబాద్ గ్రామంలో విస్తత ప్రచారం నిర్వహించారు. తొలుత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వెంకటేశ్వరరావు, రఘు పూలమాలలు వేశారు. అనంతరం రఘు మాట్లాడుతూ ప్రధాని మోదీ 2019లో తిట్టిన వారినే ఇప్పుడు పక్కన పెట్టుకుని మాట్లాడుతున్నారని చెప్పారు. మోదీ 2014లో రాష్ట్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో జాతీయ స్థాయిలో ఎన్డీఏ అధికారంలోకి వస్తే విభజన చట్టంలో నిర్దేశించిన ఏపీకి ప్రత్యేక హెూదా, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రామాయపట్నం పోర్టు నిర్మాణం ఇతర విభజన హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 2019లో, 2024లో కూడా రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. రాష్ట్రం అప్పులు పాలు కావటానికి, అమరావతి రాజధాని నిర్మాణం ఆగిపోవటానికి బీజేపీయే కారణం అన్నారు. ఇప్పటి వరకు జరిగిన మూడు విడతలో పోలింగ్‌లో బీజేపీకి ఎదురుగాలి వీచిందన్నారు. ఉత్తర భారతదేశంలో బీజేపీ సీట్లు తగ్గుతున్నాయని, తమిళనాడు, కేరళ రాష్ట్రాలో ఖాతా కూడా తెరవదని చెప్పారు. ఏపీలో టీడీపీ, జనసేనను తమతో ఉంచుకోవటానికి మోదీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. విజ్ఞుల్కైన ప్రజలు ఆలోచన చేసి ఓట్లు వేయాలన్నారు.ఇండియా వేదిక బలర్చిన అభ్యర్ధలకు ఈ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలించాలని కోరారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై, మచిలీపట్నం కాంగ్రెస్ అభ్యర్థి హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సిపిఎం గన్నవరం అభ్యర్థి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తనకు ఎర్రజెండా నాయకునిగా ప్రజల నుంచి ఆదరణ ఉందని చెప్పారు. ప్రజలు ఆలోచించి పని చేసే వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళ్ళం రాంబాబు, ఏసుదాసు, నాగరాజు, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

- కృష్ణాజిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి



ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసులు యంత్రాంగం సమాయ త్తమయినట్లు కృష్ణాజిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాల యంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ 2019వ సంవత్సరంలో ఎన్నికల సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని ఏఏ ప్రాంతాల్లో అయితే ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయో ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, సిబ్బందిచే పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అలాగే అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా, ఏర్పాటు చేసి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఎన్నికల నిర్వహణలో జిల్లా పోలీసులతో పాటు పారా మిలిటరీ బలగాలు, ఎన్‌ఎస్‌ఎస్ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్,ఎక్స్ సర్వీస్ మెన్ల వినియోగిస్తామన్నారు. అలాగే పోలింగ్ బూత్ పరిసర ప్రాంతాల్లో 144 అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నాటినుండి ఇప్పటివరకు 2611 కేసులలో 10026 మందిని బౌండోవర్ చేయడం జరిగిందన్నారు. జిల్లా మొత్తం 160 లైసెన్స్ కలిగిన వెపన్స్ ఉండగా వాటిలో 133 డిపాజిట్ కాగా మిగిలిన 27 బ్యాంకులు, ఇతర సెక్యూరిటీ స్థలాలలో ఉంచడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి పోలీస్ శాఖ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గ్రామాల్లో ఎవరైనా భయాందోళనకు గురిచేసి, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయాలని చూస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సమస్య మీ దష్టికి వస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందిస్తే మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

అన్ని వర్గాల ప్రజల నుండి సిపిఎంకు ఆదరణ

- ప్రచారం ముగించిన సిహెచ్.బాబూరావు, కళ్లం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - గన్నవరం, విజయవాడ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం విజయవాడ సెంట్రల్, గన్నవరం నియోజకవర్గాల అభ్యర్థులు సిహెచ్.బాబూరావు, కళ్ళం వెంకటేశ్వరరావు ఎన్నికల ప్రచారం ప్రజాభిమానులతో ఉత్సాహంగా ముందుకు సాగింది. కాంగ్రెస్, సిపిఐ, ఇండియా వేదిక పార్టీలు బలపరచిన సిపిఎం అభ్యర్థులుగా బరిలో దిగిన వారి విజయం కోసం ఆయా పార్టీల శ్రేణులు విస్తతంగా ప్రచారం నిర్వహించాయి. ఆయా నియోజకవర్గాల్లోని ప్రతి ఇంటికీ తిరిగి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందు నుండే అవిశ్రాంతంగా ప్రచారం సాగించారు. ప్రజల నుంచి ముఖ్యంగా భవన నిర్మాణ, అసంఘటిత కార్మికులు, ఉపాధి కార్మికులు, అంగన్వాడీలు, ఆశాలు, మున్సిపల్ కార్మికులు, మధ్య తరగతి ఉద్యోగుల నుండి మంచి స్పందన లభించింది. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బాబూరావు, వెంకటేశ్వరరావులను గెలిపించడం ద్వారా విజయవాడ, గన్నవరం అభివద్ధికి, చట్టసభల్లో ప్రజావాణి వినిపించేందుకు అవకాశం కల్పించాలని ప్రచారంలో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎపికి బిజెపి చేసిన అన్యాయాన్ని, మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు ఆ పార్టీ చేస్తున్న ప్రయత్నాలను, దానితో అంటకాగుతున్న టిడిపి, జనసేన, నిరంకుశపాలన సాగిస్తున్న వైసిపిలను ఓడించాలని ప్రచారంలో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. దేశ, రాష్ట్ర అభివద్ధికి ఇండియా వేదిక మాత్రమే దిక్సూచి అని ప్రచారం చేయడంలో అగ్రభాగాన ఉన్నారు. తాము శాసనసభ్యునిగా గెలుపొందితే చేయబోయే అభివృద్ధిని, కల్పించే సౌకర్యాలను ప్రజలకు వివరించారు. అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరణ పొందారు. చివరి రోజైన శనివారంనాడు ప్రచారాన్ని తారాస్థాయికి తీసుకెళ్లారు. గత పాలకుల వైఫల్యాలను ఎత్తిచూపుతూ ఎన్‌డిఎ కూటమి, నిరంకుశ వైసిపి ప్రభుత్వాలు మరోసారి అధికారంలోకి వస్తే ఎదురయ్యే సవాళ్లను వివరించారు. ప్రజా సమస్యలను ప్రతిబింబించేందుకు చట్టసభల్లో తమ వంటి ప్రతినిధులు ఉండాలని, తమను గెలిపిస్తే ప్రజాసమస్యలపై ఎప్పటికప్పుడు సభలో నిలదీస్తానని హామీ ఇచ్చారు.

అగ్రనేతల ప్రచారం : సిహెచ్.బాబూరావు, కళ్లం వెంకటేశ్వరరావు, ఇండియా వేదిక అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఎఐసిసి అధ్యక్షులు ఖర్గే, సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకష్ణ, ఎఐసిపి నేత, కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి మాణిక్ ఠాకూర్, ఎపిసిసి అధ్యక్షులు షర్మిల, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.ఎ.గఫూర్, వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, పూర్వ రాష్ట్ర కార్యదర్శి పి.మధు ప్రచారం చేశారు. మహిళలు, కార్మికులు, తటస్తులతో పాటు అన్ని తరగతుల ప్రజలను సమీకరించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి ఇండియా వేదిక అభ్యర్థులను చట్టసభలకు పంపాలని పిలుపునిచ్చారు.





అన్నదానంలో పాల్గొన్న దాత

నిత్యాన్నదానానికి విరాళం

జగ్గయ్యపేట : మండలం లోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగు తున్న నిత్యాన్నదాన పథకానికి కోదాడ వాస్తవ్యులు సాదు బ్రహ్మానందం, గాయత్రి కుమార్తె సాదు నాగప్రేమిక రూ.45,116 లు విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు తీర్థ ప్రసాదం, స్వామివారి శేష వస్త్రం అందజేసినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి నూతక్కి వెంకట సాంబశివరావు తెలిపారు.

ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక తూర్పు దళిత వాడికి చెందిన కొంగల (సెంట్రిం గ్) సుధాకరరావు (37) ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. సుధాకర్ సెంట్రింగ్ పని నిర్వహణలో భాగంగా, ఉదయం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం వైపు పోతుండగా, ఈ ప్రమాదం జరిగింది. శకున వీడు - మొలుగుమాడు మూలం మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ట్రక్కు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.



మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కాగా, మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం గంపలగూడెం స్వగ్రామానికి మృతదేహాన్ని తరలించారు.

రేపు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సాధారణ ఎన్నికల సందర్భంగా స్థానిక నోబుల్ కళాశాల ఆవరణలో 75- మచిలీపట్నం అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శనివారం సందర్శించి, అక్కడి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఈనెల 13వ తేదీ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమ వుతుందని అన్నారు. ఈనెల 12వ తేదీ ఉదయం ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు వచ్చి పోలింగ్ మెటీరియల్ తీసుకుని వారి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్తారని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఆయా రూట్లవారీగా కౌంటర్లు ఏర్పాటుచేసి పోలింగ్ మెటీరియల్ పంపిణీ సకాలంలో జరగాలని, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, ఆహారం కనీస వసతులు కల్పించాలని రిటర్నింగ్ అధికారి,ఆర్డీవో కి సూచించారు. రిటర్నింగ్ అధికారి, బందరు ఆర్డిఓ ఎం వాణి, ఎన్నికల సంబంధిత అధికారులు పాల్గొన్నారు .



ముగిసిన ప్రచారాలు

శనివారంతో ఎన్నికల ప్రచారాలు ముగిశాయి. ఈ నేపథ్యంలో పలువురు అభ్యర్థులు రోడ్ షోలు, ర్యాలీలు, బైక్ ర్యాలీలతో వారి వారి ప్రచారాలను ముగించారు. అభ్యర్థుల కుటుంబాలు సైతం ప్రచారాల్లో పాల్గొని ఓట్లను అభ్యర్థించారు.

మైలవరంలో వైసిపి అభ్యర్థులు రోడ్‌షో

ప్రజాశక్తి - మైలవరం : వైసిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శ్రీనివాస్, మైలవరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు శనివారం మండలంలోని వెల్వడం, మైలవరంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి కేశినేని నాని మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించిన సిఎం జగన్ మరొకసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ ప్రచారం

ప్రజాశక్తి విస్సన్నపేట : తిరువూరు నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ ఎన్నికల ప్రచారం అనుకున్న సమయానికి ముందే విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లి గ్రామంలో ముగిసింది. అరవై అయిదు రోజులు నిర్విరామంగా గంపలగూడెం మండలం ఉమ్మడి దేవరపల్లిలో ప్రారంభమై గ్రామ గ్రామాన పల్లె పల్లెల వెంట పట్టణాలను పంచాయతీలను చుట్టుముడుతూ ఎండనక వాననక రేయనకా పగలనక అలసట లేకుండా 43 నుండి 46 డిగ్రీల ఉష్ణోగ్రతను సైతం లెక్కచేయకుండా జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని వేమిరెడ్డిపల్లి గ్రామంలో ముగించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు తదితరులకు స్వామి దాస్ ధన్యవాదాలు తెలిపారు.

ఉదయభాను కుటుంబీకుల ప్రచారం

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన సామినేని ఉదయభానుని ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కుమార్తె పద్మ ప్రియాంక అన్నారు. మండలంలోని ముక్త్యాల, అగ్రహారం గ్రామాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను చేసిన అభివృద్ధిని తెలియపరుస్తూ ఉదయభాను కుమార్తె పద్మ ప్రియాంక, కోడలు కావ్య, మేనకోడలు ప్రజ్ఞ, ఇంటూరి శ్రీలత శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్తూ మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా కేశినేని నానిని, ఎమ్మెల్యేగా సామినేని ఉదయభానుని మరొకసారి గెలిపించాలని ప్రజలను కోరారు.

ప్రభుత్వ విప్ ఉదయభాను విజయానికి ప్రచారం

జగ్గయ్యపేట : పట్టణంలోని శుక్రవారం రాత్రి మార్కండేయ బజారులో వైసిపి అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ పద్మశాలి సంఘం నేతలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా చేనేత విభాగం వైసిపి అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పద్మశాలీలంతా ఐక్యంగా ఉండి ప్రభుత్వానికి అండగా ఉండాలని, పద్మశాలీలు ఎక్కువమంది బంగారం పని చేస్తుండటంతో వారి అభ్యున్నతికి కూడా పాటుపడేలా రాబోయే వైసిపి ప్రభుత్వంలో మనం మన హక్కులను పరిరక్షించుకోవాలని మన ఆశయాలను నెరవేర్చుకోవాలని ఫ్యాను గుర్తుకే మన అమూల్యమైన ఓట్లు వేసి పార్లమెంటు శాసనసభ అభ్యర్థుల్ని గెలిపించాలని కోరారు.

ఉదయభాను ప్రచారం

జగ్గయ్యపేట : ఎన్నికల సందర్భంగా చంద్రబాబు బూటకపు మేనిఫెస్టోను ప్రపంచ బ్యాంకుల సైతం అమలు చేయలేదని ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని చిల్లకల్లు గ్రామంలో ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో ఓటు అడిగే అర్హత చంద్రబాబుకు లేదని అన్నారు. 2014లో 100 పేజీల మేనిఫెస్టోలో 600 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని అమలుపరుస్తూ చెప్పినవే కాకుండా చెప్పనివి కూడా అమలు చేశారని అన్నారు. మరొకసారి ఎన్నికల్లో చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలను మోసం చేయడానికి ముందుకు వస్తున్నాడని దానిని ప్రజలు నమ్మొద్దని కోరారు. 2019 నుంచి జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని గతం కంటే ఎక్కువ అభివృద్ధి చేశానని చెప్పారు. 14 కోట్ల రూపాయలతో జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. హైవే పై కోటి రూపాయలతో బస్టాండ్, టిటిడి కళ్యాణ మండపం నిర్మాణం, షాదిఖానా నిర్మాణాలు చేసినట్లు గుర్తు చేశారు.

కంచికచర్లలో టిడిపి అభ్యరి సౌమ్య రోడ్ షో

ప్రజాశక్తి - కంచికచర్ల : నందిగామ టిడిపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచర ఘట్టం ముగింపు దశకు రావటంతో ఎన్నికల ప్రచారంలో భాగంగా వేలాది మంది కార్యకర్తలతో కలిసి భారీ రోడ్ షో నిర్వహించారు. స్థానిక. టిడిపి కార్యాలయం నుండి గొట్టుముక్కల రోడ్డె, నెహ్రూ సెంటర్, జాతీయరహదారి, చెవిటికల్లు, బంక్ సెంటర్ అంబేద్కర్ కాలనీ వరకు డ్ షో నిర్వహించారు. యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. రోడ్ షో సందర్భంగా ప్రధాన రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోగంటి బాబు, వేమా కిషోర్, అనుమోలు వాసు, బుల్లిబాబు, వేమా వెంకట్రావు, అల్లడి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తంగిరాల సౌమ్య మండలంలోని మోగులూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోగులూరు గ్రామానికి చెందిన పలువురు వైసిపిని వీడి తంగిరాల సౌమ్య సమక్షంలో టిడిపిలోకి చేరారు.

టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ ప్రచారం

ప్రజాశక్తి - వత్సవాయి : జగ్గయ్యపేట నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా వత్సవాయి మండలం చిట్యాల, సింగవరం గ్రామాల్లో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిట్యాల, సింగవరం గ్రామాల్లో ఇంటింటా సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా కేశినేని శివనాథ్ చిన్నిని గెలిపించాలని కోరారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎవరి జీవితాల్లో మార్పు రాలేదని అందరూ తీవ్రంగా దెబ్బతిన్నారని, ఊరు వాడ ఏకమై మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి వైసిపిని బంగాళాఖాతంలో కలపాలని అన్నారు.

ప్రచారంలో కొలికపూడి శ్రీనివాస్

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండలంలో చివర రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కొండపర్వ , చంద్రుపట్ల తెల్లదేవరపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ రోజుతో మండలంలో ఎన్నికల ప్రచారం కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రచారంలో వంగవీటి రాధా

ప్రజాశక్తి - నందిగామ : బటన్ నొక్కి నొక్కి అలిసిపోయిన సిఎం జగన్మోహన్‌రెడ్డికి ఇక సెలవు ఇద్దామని రాష్ట్ర ప్రజలకు టిడిపి నాయకుడు వంగవీటి రాధా పిలుపునిచ్చారు. నందిగామ నియోజకవర్గంలో శనివారం వంగవీటి రాధ పర్యటించారు. నందిగామ నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య ఎన్డీయే కూటమి నేతలతో కలిసి వంగవీటి రాధా నందిగామ పట్టణంలో రైతుపేట పార్టీ కార్యాలయం నుండి రైతుపేట, సిఎం రోడ్డు, గాంధీ సెంటర్, పాత బస్టాండ్ మీదుగా అనాసాగరం వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగవీటి రాధ మాట్లాడుతూ ఇప్పటికే వైసీపీ రాష్ట్ర ప్రజలను కులాలు, మతాలవారీగా విడ గొట్టిందని ఆరోపించారు. కాపులందరూ కలిసికట్టుగా ఉన్నామని నిరూపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ ఎన్నికల్లో ఇచ్చే తీర్పు భావితరాలకు ఉజ్వల భవిష్యత్తునిస్తుందన్నారు. నందిగామ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్యను గెలిపించాలని కోరారు. ఇప్పటికే కూటమి అభ్యర్థుల విజయం పక్కా అన్నారు. చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యమన్నారు.



కంచికచర్లలో టిడిపి అభ్యర్థి సౌమ్య రోడ్ షో



ప్రచారంలో వైసిపి అభ్యర్థి సామినేని ఉదయభాను



సామినేని కుటుంబ సభ్యుల ప్రచారం



విస్సన్నపేటలో కొలికపూడి శ్రీనివాస్ ప్రచారం



మైలవరంలో వైసిపి అభ్యర్థి రోడ్ షో



నందిగామలో కూటమి అభ్యర్థుల ప్రచారం



వత్సవాయిలో శ్రీరాం తాతయ్య ప్రచారం


అవనిగడ్డలో బుద్ధ ప్రసాద్ ప్రచారం


గుడివాడలో వెనిగండ్ల రాము గెలుపునకు బైక్ ర్యాలీ


గుడివాడలో సమావేశంలో మాట్లాడుతున్న వెనిగండ్ల రాము

ర్యాలీలు, రోడ్‌షోలు

వేకనూరులో బుద్ధప్రసాద్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ : మండల పరిధిలోని వేపనూరు గ్రామంలో టిడిపి బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ విస్తతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహిస్తూ బుద్ధ ప్రసాద్ ఓటర్లకు మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థిగా తనకు గాజు గ్లాస్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అవినీతి అక్రమాలలో నెంబర్ వన్‌గా ఎమ్మెల్యే షాడో ఎమ్మెల్యేలు పనిచేస్తున్నారన్నారు. గడ్డ నియోజ క వర్గానికి ఉన్న గొప్ప పేరును అప్రతిష్ట పాలు చేసిన ఘనత ఎమ్మెల్యే రమేష్ బాబుకి దక్కుతుందన్నారు ఐదేళ్లు అవనిగడ్డ నియోజకవర్గం అధోగతి పాలు చేశారని డాక్టర్ శ్రీహరి హత్య కేసులో పోలీసులపై ఒత్తిడి ఎందుకు తీసుకొని రాలేదన్నారు. పోలీస్ వ్యవస్థను శాంతి భద్రతలకు కాకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి ఉపయోగించారనీ విమర్శించారు నియోజకవర్గంలో పోలీసు రాజ్యం సష్టించారని అంతటి అరాచక పాలన నియోజకవర్గంలో ఎన్నడూ చూడలేదన్నారు. గురువు కాలువలు మరమ్మత్తులతో కోట్లు గడిచారని ఇసుక మట్టి అమ్ముకొని కోట్లు గడిచారని అలా సంపాదించిన కోట్లతో ఓట్లు కొనడానికి వస్తున్నారన్నారు. ఓటర్లు ఆ పాపపు సొమ్మును దరిచేరనివ్వవద్దని రోడ్లు వేయని వారికి ఓట్లు ఎలా వేస్తారు అంటూ ఓటర్లను ప్రశ్నించారు. కూటమికి మార్గదర్శకంగా వేకనూరు గ్రామం ఉందని వేకనూరు గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపుతాను అంటూ బుద్ధ ప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుంగల శ్రీలక్ష్మి ఉప సర్పంచ్ తుంగల మురళి కూటమి నాయకులు పాల్గొన్నారు.

నాని గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిషప్ జాన్ బెన్నీ లింగం ఎన్నికల ప్రచారంలో భాగంగా గుడివాడ నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి కొడాలి నాని గెలుపు కోసం మండలం లో కొన్ని గ్రామాలలో క్రైస్తవ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా జాన్ బెన్నీ లింగం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో క్రైస్తవులు ముస్లింలు తప్పనిసరిగా ఆలోచన చేయాలి ముస్లిం, క్రైస్తవ మైనార్టీలపై వివక్షత చూపించే కూటమి మన ముందు ఉన్నది. వాటిని ఎదుర్కొనే సత్తా,దమ్ము కేవలం ఓటు ద్వారానే ఉందన్నారు. మిగిలిన రాష్ట్రాలను చూసుకుంటే ఆ రాష్ట్రాలలో ముస్లిం మైనార్టీల పైన క్రైస్తవుల పైన అనేకమైన దాడులు జరుగుతున్నాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు మనకున్న రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని పిలుపునిచ్చారు.

టిడిపి అభ్యర్థి రాము బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - గుడివాడ :

గుడివాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే వారికే ఓటు వేసి గెలిపించాలని టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడలో 20 ఏళ్లుగా ఏం జరుగుతుందో ప్రతి ఒక్కరికి తెలుసని, చరిత్ర కలిగిన గుడివాడ పరిస్థితులు చూస్తుంటే చాలా బాధగా ఉందన్నారు. కాలువల్లో పూడికలు తీయించి, రైతులందరికీ సాగునీరు అందిస్తామని, ముస్లిం షాదిఖాన పూర్తి చేయిస్తామన్నారు. ఈ సమావేశంలో పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు గోర్జి సత్యనారాయణ, పార్టీ శ్రేణులతో కలిసి టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. గుడివాడ ప్రజావేధిక వద్ద ప్రారంభమైన ర్యాలీ నెహ్రూచౌక్, కోగంటి రాజబాబయ్య చౌక్, ఆర్డీవో కార్యాలయం రోడ్డు, బేతవోలు కొత్త బ్రిడ్జి మీదుగా ఓవర్ బ్రిడ్జి, ఎజికె స్కూల్ సెంటర్, బస్టాండ్, ఓల్డ్ బైపాస్ రోడ్డు, ముబారక్ సెంటర్, మార్కెట్ సెంటర్ మీదుగా ప్రజావేదిక వద్దకు చేరుకుంది.


బాలశౌరి, బుద్ధప్రసాద్ గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ : కూటమి అభ్యర్థి బాలశౌరి బుద్ధ ప్రసాద్ విజయం కోసం కూటమి నాయకులు అవనిగడ్డలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడగానే మొట్టమొదటిగా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అందువల్ల అవనిగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థిగా మండలి బుద్ధ ప్రసాద్ మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరిని గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ ప్రసాద్ చిన్న కుమార్తె అవనిజ తో పాటు టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు బం డే రాఘవ వచ్చు రఘునాథ్ మేడికొండ విజయ్ అడపా శ్రీనివాసరావు జనసేన పార్టీ నాయకులు గుడివాక శేషబాబు తెలుగు మహిళా నాయకులు బండే కనకదుర్గ విశ్వనాథపల్లి పాప బిజెపి నాయకులు శోభిల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. రెండో వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి బుద్ధ ప్రసాద్‌లను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్రు యపాలెం మోదుమూడి ఎంపిటిసి కటికల వసంత్ అన్నపరెడ్డి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. మూడో వార్డులో కూడా ఎన్నికల ప్రచారం నిర్వహించి ఈవీఎం ప్యాడ్ ద్వారా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అన్నపురెడ్డి రామదాసు టిడిపి నాయకులు అన్నపరెడ్డి లక్షణ, నెల్లూరు లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు

టిడిపి అభ్యర్థి వెంకట్రావు గెలుపునకు ముద్దరబోయిన ప్రచారం

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామంలో శనివారం గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు విజయాన్ని కోరుతూ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గన్నవరం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లను కుల కార్పొరేషన్లుగా విభజించినా జగన్ వాటి ద్వారా కనీసం ఒక్కరికి కూడా ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోయాడన్నారు. మరోవైపు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి వారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. అనంతరం పలువురు టిడిపిలో చేరారు.


గుడ్లవల్లేరులో కొడాలి నాని గెలుపునకు ప్రచారం


అవనిగడ్డలో కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రచారం చేస్తున్న నాయకులు


గన్నవరంలో కూటమి అభ్యర్థి గెలుపునకు ప్రచారం చేస్తున్న ముద్దరబోయిన వెంకటేశ్వరరావు

స్వామిదాస్ సతీమణి ప్రచారం

ప్రజాశక్తి - తిరువూరు :

వైసిపి.తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు తరఫున ఆయన సతీమణి సుధారాణి శనివారం తిరువూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చీరాల సెంటర్ నుంచి బోస్ సెంటర్ వరకు దుకాణా దారులను, వ్యాపారులను కలిసి తన భర్త స్వామిదాస్‌ను గెలిపించాలని కోరారు. నమూనా బ్యాలెట్‌లను పంపిణీ చేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసుకు విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి కేసునేని శ్రీనివాస్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట పార్టీ నాయకులు కంచర్ల ముత్య ప్రసాద్, వెంకట కుమారి, అనుమల ముత్తారావు, శ్రీనివాసరావు, దేవిశెట్టి బాలకష్ణ, ఆర్యవైశ్యంగ సభ్యులు సోమవరపు సత్యనారాయణ, కొత్తూరు గంగాధర్, కొల్లిపర సుబ్బారావు, నగర పంచాయతీ వైస్ చైర్పర్సన్ వెలుగోటు విజయలక్ష్మి పాల్గొన్నారు.



మజ్జిగ - నిమ్మరసం పంపిణీ

ప్రజాశక్తి - విస్సన్నపేట :

విస్సన్నపేటలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఎన్నారైల సౌజన్యంతో ఎన్ఆర్ఐలు అబ్దుల్ మీర్జావలి, వల్లభనేని గిరి ఆధ్వర్యంలో మజ్జిగ నిమ్మరసం పంపిణీ చేశారు. రెండు రోజుల ముందు వర్షం పడటంతో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల ప్రయాణికులు, బాటసారులు అందరూ మజ్జిగ నిమ్మరసం, సేవించారు. ఈ సందర్భంగా చెన్నారావు మాట్లాడుతూ నలుగురికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడంలో ఎన్ఆర్ఐలు ఎప్పుడు ముందుంటారని తెలిపారు.


ఏనుగు నమూనాతో ప్రచారంలో పాల్గొన్న దేవమణి

దేవమణి ప్రచారం

ప్రజాశక్తి - పమిడిముక్కల :

ఏనుగు గుర్తుకు ఓటు వేసి మచిలీపట్నం పార్లమెంటును అభివద్ధి పథంలో నడపడానికి సంక్షేమ ఫలాలు సకాలంలో ప్రజలకు చేరవేయడానికి ఎమ్మెల్యేగా తనకు ఓటు వేసి గెలిపించాలని మచిలీపట్నం అభ్యర్థి దేవరపల్లి దేవమణి కోరారు శనివారం నాడు పాండుముక్కల మండలంలోని వీరంకిలాకు మంటాడ తోట్లవల్లూరు మండలంలోని దేవరపల్లి, పామర్రు, గుడివాడ పెద్దల గ్రామాల్లో పర్యటించారు. ఏనుగు నమూనాతో ఊరేగింపు అందరిని ఆకట్టుకుంది. పేదలకు సంక్షేమ ఫలాలు అందాలంటే బహుజన పార్టీకి ఓటు వేయాలని ఆమె అన్నారు. విద్య, వైద్యం సకాలంలో అందాలంటే నేను గుర్తుకే ఓటు వేయాలని తెలిపారు. గ్రామాల్లో రోడ్డు, కరెంటు అవస్థలు పోవాలంటే రైతులకు మేలు జరగాలంటే బహుజన పార్టీకి ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి ఆనందకుమార్ గుడ గుడివాడ నిరంజన్ కృష్ణ నందేటి రమేష్ బాబు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.


రోడ్డు నిర్మాణం పూర్తయిన సందర్భంగా యాగం చేస్తున్న శ్రీహరి

యాత్రికుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలం లోని వేదాద్రి గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్య క్షేత్రం యోగానంద లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం కొండపై యాత్రి కుల సౌకర్యార్థం ఘాట్ రోడ్డు వేయించారు. నిజామ్స్ ఇన్స్టిట్యూషన్ అఫ్ మెడికల్ సైన్స్ ఆంకాలజీ, హైదరాబాద్‌కు చెందిన దాత డాక్టర్ యు.శ్రీహరి ఘాట్ రోడ్డు పూర్తి అయినందున, అక్షయ తృతీయ సందర్భంగా యాగం నిర్వహించారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.ఎల్.ఇందిరా దత్తు ఆధ్వర్యంలో నిర్వహించారు. వారికి దేవస్థాన ఇఒ శిరపరపు హేమలత దేవి పట్టు వస్త్రాలు, పట్టు శాలువాతో సన్మానించారు.

27 నుండి ఓపెన్ చదరంగం పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రస్థాయి సీనియర్ ఓపెన్ చదరంగం పోటీలను ఈనెల 27 28 తేదీలలో గురు నానక్ కాలనీ గేట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ సైన్సెస్ కళాశాలలో నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ తాడిపర్తి కిషన్ బాబు తెలిపారు. విభాగంలో రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు సంబంధించి గోడ ప్రతులను శనివారం కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ చదరంగ పోటీలకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల నుంచి సుమారుగా 200 మంది క్రీడాకారులు పాల్గొంటారని, ఈ పోటీల్లో పాల్గొని క్రీడాకారులకు, తల్లిదండ్రులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన తొలి నలుగురు క్రీడాకారులను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేస్తున్నట్లు, అంతేకాకుండా గెలుపొందిన క్రీడాకారులకు, చిన్నారులకు 50 వేల రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని చెప్పారు. వీటితో పాటు వివిధ ఏజ్ గ్రూపులలో బాల బాలికలకు ట్రోఫీలు మెడల్స్ సర్టిఫికెట్స్ ఇస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి అక్బర్ పాషా, మందుల రాజీవ్ తెలిపారు. వివరాలకు 9246181858 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.


వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

ఎలాంటి ప్రచారాలూ నిర్వహించకూడదు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డి.కె.బాలాజీ



ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 13న సాధారణ ఎన్నికల పోలింగ్ జరగనున్న దృష్ట్యా 48 గంటల ముందు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని పోలింగు ముగిసే సమయం నుండి 48 గంటల ముందుగా అనగా 11 వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటల నుండి ఎలాంటి ప్రచార కార్యక్రమాలు అభ్యర్థులు గాని రాజకీయ పార్టీల ప్రతినిధులు గాని చేపట్టకూడదని సూచించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 126 ఏ ప్రకారం ఎగ్జిట్ పోల్ నిర్వహించడం కానీ ఎన్నికల ఫలితాలను వ్యాప్తి చేయడం గానీ చేయకూడదని తెలిపారు. అభిప్రాయ సేకరణ (ఒపీనియన్ పోల్) కూడా నిషేధించినట్లు తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 126 (1) బి ప్రకారం సినిమాటోగ్రఫీ టెలివిజన్ లేదా అలాంటి పరికరాల ద్వారా ఎన్నికలకు సంబంధించిన సమాచారం ప్రదర్శించడం నిషేధించినట్లు సూచించారు. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే విధంగా బహిరంగ సమావేశాలు ఊరేగింపులు చేయకూడదన్నారు. సంగీత విభావరి పేరుతో లేదా అటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఎన్నికల సంబంధమైన ప్రచారం చేయరాదన్నారు. పత్రికా సమావేశాలు ఇంటర్వ్యూల ద్వారా ఎన్నికలకు సంబంధించిన విషయాలను మీడియాకు తెలియచేయకూడదన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల గురించి డిజిటల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రచారం చేయకూడదన్నారు. ఎన్నికల విషయాలు తెలిపే లౌడ్ స్పీకర్లను ఉపయోగించకూడదని, ఓటర్ల రవాణా కోసం ఉచితంగా వాహనాలు ఏర్పాటు చేయకూడదని అన్నారు. విధుల్లో ఉన్న అధికారులు మినహా పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల లోపు ఎలాంటి సెల్‌ఫోన్ వినియోగించకూడదని తెలిపారు. మద్యం అమ్మడంగానీ పంపిణీగానీ చేయకూడదన్నారు. అభ్యర్థుల ప్రయోజనాలు పెంపొందించేలా ఎవరిని ప్రభావితం చేయకూడదని, లంచం ఇవ్వడానికి ప్రయత్నించకూడదని సూచించారు. బల్క్ ఎస్ఎంఎస్‌లు గాని, వాయిస్ మెసేజ్‌లు గాని రాజకీయ ప్రచారం కోసం వినియోగించకూడదని తెలిపారు. రాజకీయ ప్రచారం ముగిసిన పిదప ఆయా నియోజకవర్గాలకు సంబంధం లేని ఇతర ప్రాంతాల పార్టీ కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయా నియోజకవర్గాల్లో ఉండకూడదని తెలిపారు.

ముగిసిన ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ : ఈనెల 13వ తేదీన జరగనున్న పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ప్రచార పోరు శనివారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. ఏప్రిల్‌లో ఎన్నికల నోటిఫికేషన్ విలువరించిన వెంటనే కొన్ని పార్టీల వారు ఎన్నికల ప్రచారం మొదలుపెట్టగా మరికొన్ని పార్టీల వారు నామినేషన్ల అనంతరం నామినేషన్ల ఉపసంహరణ నాటి నుండి ప్రచారం ప్రారంభించారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పార్టీ అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులంతా రోడ్లపైకి వచ్చి ఓట్లు అభ్యర్థించే కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొన్నారు. వైసిపి అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు సతీమణితో పాటు కుటుంబ సభ్యులు కుమారుడు కుమార్తెలు అల్లుళ్లు ప్రచారంలో పాల్గొనగా టిడిపి బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ తరఫున ఆయన కుమారుడు కుమార్తెలు అల్లుళ్లు బుద్ధ ప్రసాద్ సతీమణి కూడా విస్తతంగా పర్యటించి ఓట్ల అభ్యర్థించారు. మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలశౌరి కుమారుడు వైసిపి అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు కుమారుడు కూడా తమ తండ్రుల విజయం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్‌షోలతో వాటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేయగా భారీ ర్యాలీలతో నియోజక వర్గం అంతా చుట్టుముట్టారు. మరోవైపు సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందే శ్రీరామ్ మూర్తి వామపక్ష నాయకులతో కలిసి నియోజకవర్గంలో అధికార ప్రతిపక్ష పార్టీలకు పోటీగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి వారి మేనిఫెస్టోలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లు వారికి విజయం చేకూరిస్తే అధికారంలోకి వచ్చి చేపట్టబోయే సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. వీరితో పాటు భోజన సమాజ్ పార్టీ అభ్యర్థి గుంటూరు నాగేశ్వరరావు జై భీమ్ భారత్ పార్టీ అభ్యర్థి సముద్రాల అంబేద్కర్ కూడా పోటీగా ప్రచారం నిర్వహించారు. వీరితోపాటు కొందరు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా ప్రచారం నిర్వహించారు మొత్తం 20 రోజులపాటు పోరా హోరీగా సాగిన ప్రచారం ముగియడంతో ఒక్కసారిగా అవనిగడ్డలో నిశ్శబ్ద వాతావరణం ఏర్పడింది మరోవైపు తమ అభిమాన అభ్యర్థి పార్టీ గెలుస్తుందంటూ కొందరు పందెం రాయుళ్లు జోరుగా పందాలు కాసేందుకు సిద్ధపడుతున్నారు. ఈ సారి ఓటర్ నాడి ఎటువైపు ఉందో చూడాలి.


విలేకరులతో మాట్లాడుతున్న డిఎస్పీ మురళీధర్

వైసిపి అభ్యర్థి ఆసిఫ్‌ను గెలిపించండి

గయాసుద్దీన్ పిలుపు



ప్రజాశక్తి - భవానీపురం : పేదవాడికి, ధనవంతుడికి మధ్య జరుగుతున్న ఎన్నికల పోరాటంలో పేదవాడైన వైసిపి అభ్యర్థి షేక్ ఆసిఫ్‌ని గెలిపించాలని పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు ఐజా గ్రూప్ చైర్మన్, జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాసుద్దీన్ (ఐజా) పిలుపునిచ్చారు. శనివారం భవానీపురంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి అభ్యర్థి ఆసిఫ్ కనీసం 20 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి దిగుమతి అయిన బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి ఇక్కడి స్థానికులకు అవసరం లేదని, స్థానికుడైన వైసీపీ అభ్యర్థి ఆసిఫ్‌తోనే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి ఆసిఫ్ గెలుపుతోనే సామాన్యుడికి న్యాయం జరుగుతుందని ఐజా స్పష్టం చేశారు.


సాయం అందజేస్తున్న దృశ్యం

ఏడాది పాపకు 'దీవెన' సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఏడాది పాప అబ్దుల్ సఫియాకు దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. విజయవాడ పటమట సనత్‌నగర్‌కు చెందిన తండ్రి ఇమ్రాన్ చిరు ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న పాప హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఇప్పటికే చాలా ఖర్చు చేసి ఉన్నారు. సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించగా శనివారం దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ వారి తరఫున రూ.10 వేలు ఆర్థిక సహాయం గ్రూఫ్ సభ్యులు యాంటీ కరప్షన్ బ్యూరో హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, సింగ్‌నగర్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రాధాకృష్ణ హాస్పిటల్‌కి వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులకు రూ.10వేలు సహాయం అందజేశారు. ఫౌండేషన్ సభ్యులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

'ల్యాండ్ టైట్లింగ్' కరపత్రాలు దహనం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామంలో చివరి రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తిరువూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రాష్ట్రంలో అమలుపరిచిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజలకు మంచిది కాదని అది ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటుందని ఈ విధంగా ఇచ్చిన దస్తావేజులు అధికారికంగా ప్రభుత్వానికే చెందుతుందని ఈ యాక్ట్‌ను వ్యతిరేకిస్తూ నిరసనగా కరపత్రాలను అగ్నితో కాల్చి బూడిద చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మనుబోలు శ్రీనివాసరావు రాయల సుబ్బారావు రాయల సురేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



క్రికెట్ వీక్షణకు వినూత్న కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : క్రికెట్ క్రీడాభిమానుల కోసం ప్రస్తుతం ఐపిఎల్ మ్యాచ్‌ల సందర్భంగా ఎప్పటికపుడు మ్యాచ్‌ల వివరాలను తెలియచేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కార్యక్రమ నిర్వాహకులు కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐపీఎల్ క్రీడాంశం క్రికెట్‌తో పాటు సాంస్కృతిక శక్తి కేంద్రంగా మారుతుందని ఇందులో భాగంగానే క్రికెట్‌తో పాటు పలు కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు స్క్రీన్ల ద్వారా ప్రచారం కల్పించడం కోసం ప్రజలకు తెలియచేస్తున్నట్లు తెలిపారు. క్రికెట్‌లో ఎప్పటికపుడు మార్పులు వస్తుంటాయని వాటిని ఎప్పటికపుడు ప్రజలకు తెలియ చేస్తున్నామని తెలిపారు. క్రికెట్‌తో పాటు క్రీడాభిమానుల కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

అపోలో సరికొత్త టైర్స్ విడుదల

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : టైర్ల కంపెనీలలో అగ్రగామిగా ఉన్న అపోలో సరికొత్తగా టీవీసీ విరాట్ టైర్లను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ మార్కెటింగ్ ప్రతినిధి ఎస్. కుమార్ తెలిపారు. నగరంలోని అపోలో టైర్ల షోరూమ్ నందు నూతన టైర్లపై అవగాహనా కార్యర్యమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అపోలో విరాట్ టైర్లు అన్ని రంగాలకు చెందిన వెహికల్స్‌కు ఉపయోగిస్తారన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి సంబంధించి పలు యంత్రాలకు ఉపయోగిస్తారని తెలిపారు. వాహనాలకు చక్కటి మన్నిక అందించేందుకు విరాట్ టైర్లు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. అలాగే ఎప్పటికపుడు వాహనాలలో వస్తున్న మార్పులకు అనుగుణంగా టైర్లను కూడా రూపకల్పన చేస్తూ కొత్త వాటిని తీసుకువస్తున్నట్లు తెలిపారు.

జడ్ సిరీస్‌తో మారుతి సుజుకి కారు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉత్సాహవంతమైన యువత కోసం సరికొత్తగా మారుతి సుజుకి జడ్ సిరీస్ ఇంజిన్‌తో నూతన కారును రూపొందించినట్లు సంస్థ మార్కెటింగ్ హెడ్ పార్థ బెనర్జీ ఒక ప్రకటనలో తెలిపారు. 2005 నుండి మారుతి సుజుకి కార్లును సరికొత్తగా తీసుకురావడంలో ముందుంటుందని పేర్కొన్నారు. మారుతి స్విఫ్ట్ బ్రాండ్ ఆటోమోటివ్ రంగంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఎంతో మందిని ఆకట్టుకున్న మారుతి స్విఫ్ట్‌ను కొన్ని మార్పులు చేస్తూ సరికొత్తగా మార్కెట్లోకి తీసుకువచ్చారని వివరించారు. ప్రస్తుతం స్విఫ్ట్ బ్రాండ్‌కు 29 లక్షల మందిపైగా కస్టమర్లు ఉన్నారని తెలిపారు. ఈ సరికొత్త కారులో ఆరు ఎయిర్ బ్యాగ్స్, అన్ని సీట్ల కోసం మూడు పాయింట్ సీట్ బెల్ట్స్ ఉన్నాయని తెలిపారు. హిల్ హోల్డ్ అసిస్ట్ వంటి భద్రతా ఫీచర్లు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. కొత్త స్విఫ్ట్ వాహనంలో ఉన్న వారి భద్రతను నిరంతరంగా పెంపొందించడానికి తమ సంస్థ ఎప్పటికపుడు నూతన ఆవిష్కరణలను చేస్తుందని తెలిపారు.